మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 179
పేజీలు : 3

బుధవారం 24 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్

**టీ మీడియా, జనవరి23, మేడ్చల్:**
దుండిగల్ గండి మైసమ్మ తహసిల్దార్ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా టీ మీడియా 2026 నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యపాత్ర వహిస్తారని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రిపోర్టర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అదానీ షేర్లకు...
# లంచం కేసు కుదుపు



- 15 శాతం వరకు పతనం
- రూ.1.4 లక్షల కోట్లు ఫట్

**టీ మీడియా జనవరి 23,ముంబయి :**
అదానీ కంపెనీల షేర్లు తీవ్ర కుదుపునకు గురైయ్యాయి. అదానీ గ్రూప్ ఎదుర్కొంటున్న 265 మిలియన్ డాలర్లు (సుమారు రూ.2,200 కోట్లు) లంచం, మోసం కేసులో అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్? కమిషన్(ఎస్ఇసి) ఒత్తిడి పెంచడంతో వారాంతం సెషన్?లో ఆ కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం వరకు పతనమయ్యాయి. గౌతమ్ అదానీ, సాగర్ అదానీలకు సమన్లు జారీ చేసేందుకు ఎస్ఇసి కోర్టు అనుమతి కోరిన నేపథ్యంలో శుక్రవారం అదానీ గ్రూపులోని 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్? కాపిటలైజేషన్? రూ.1.4 లక్షల కోట్లు తుడుచుకుపెట్టుకుపోయింది.



అదానీ గ్రూప్?లోని అత్యంత కీలకమైన కంపెనీ అదానీ ఎంటర్ప్రైజెస్ షేర్ ఏకంగా 10.76 శాతం పతనమై రూ.1,861కి పరిమితమయ్యింది. అదానీ గ్రీన్ షేర్ 14 శాతం నష్టంతో రూ.772 వద్ద ముగిసింది. ఈ సూచీ భారీ పతనాన్ని చవి చూసింది. అదానీ పోర్ట్స్ షేర్లు 7.5 శాతం తగ్గి రూ.1,307.60 వద నమోదయ్యాయి. అదానీ ఎనర్జీ 12 శాతం కోల్పోయి రూ.814.25కు పరిమితమయ్యింది. అదానీ గ్రూపులోని అంబుజా సిమెంట్, ఎసిసి, అదానీ టోటల్ గ్యాస్, ఎన్డిటివి తదితర అన్ని స్టాక్స్ గరిష్ఠంగా 5.98 శాతం వరకు పడిపోయాయి.

### మోసం ఆరోపణల నేపథ్యం

అదానీ గ్రూప్? ఎదుర్కొంటున్న 265 మిలియన్? డాలర్లు (సుమారు రూ.2,200 కోట్లు) లంచం, మోసం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గౌతమ్ అదానీ, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ సాగర్ అదానీలకు నేరుగా ఇమెయిల్? ద్వారా నోటీసులు పంపేందుకు అనుమతించాలని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్(ఎస్ఇసి) అక్కడి కోర్టును కోరింది. గతేడాది కాలంగా దౌత్యపరమైన మార్గాల్లో సమన్లు అందజేయడానికి ఎస్ఇసి ప్రయత్నించినప్పటికీ, భారత ప్రభుత్వం నుండి ఆశించిన స్పందన లభించలేదని రాయిటర్స్ ఓ కథనంలో వెల్లడించింది. గతంలో ఎస్ఇసి చేసిన రెండు అభ్యర్థనలను భారత్ తిరస్కరించినట్లు తాజా కోర్టు ఫైలింగ్స్ వెల్లడించాయి. ప్రస్తుత పద్ధతుల్లో సమన్ల ప్రక్రియ పూర్తి కావడం కష్టమని భావిస్తున్న అమెరికా నియంత్రణ సంస్థ నేరుగా వారి బిజినెస్ ఇమెయిల్ ఐడిలకు వీటిని పంపేందుకు అనుమతి ఇవ్వాలని న్యూయార్క్ కోర్టును ఎస్?ఇసి కోరింది. తాజా పరిణామంపై అదానీ గ్రూప్ కానీ, భారత ప్రభుత్వం కానీ స్పందించలేదు. గతంలో భారత విదేశీ వ్యవహారాల శాఖ స్పందిస్తూ.. ఇది ప్రయివేటు సంస్థలు, అమెరికా న్యాయ శాఖకు సంబంధించిన అంశమని పేర్కొంది. నవంబర్ 2024లో గౌతమ్ అదానీ, ఒక అమెరికన్ కంపెనీతో సహా ఇతరులు భారత్‌లో సోలార్ పవర్ కాంట్రాక్టును పొందేందుకు 250 మిలియ డాలర్ల లంచం ఇవ్వడంలో భాగస్వాములయ్యారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ విషయంలో అమెరికన్ ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారనేది ప్రధాన అరోపణ. మరోవైపు లంచం ఆరోపణలను తొలగించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడానికి గతేడాది మే నెలలో అదానీ ప్రతినిధులు ట్రంప్ అధికారులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గౌతం అదానీ అరెస్టు అయ్యే ప్రమాదం ఉన్నందున ఆయన అమెరికాకు వెళ్లలేరని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## కేరళలోనూ గుజరాత్ సీన్ రిపీట్

- త్వరలో అధికార మార్పు తప్పదు
- పీఎం స్వనిధి క్రెడిట్ కార్డు ప్రారంభించాం మోదీ



**టి మీడియా , జనవరి 23 , తిరువనంతపురం :**
గుజరాత్‌లో కేవలం ఒక నగరంలో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం, ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు వెళ్లిందని, ఇప్పుడు కేరళలోనూ అదే జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల తిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలే అందుకు నిదర్శనమని చెప్పారు. కేరళ ప్రజలు బీజేపీపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేరళలో ప్రభుత్వ మార్పు తప్పదని విశ్వాసం వ్యక్తం చేశారు. తిరువనంతపురం నుంచి అమృత్? భారత్? సూపర్?ఫాస్ట్? రైలును ప్రధాని ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ పాల్గొన్నారు.

### తిరువనంతపురాన్ని ఎల్డీఎఫ్, యూడీఎఫ్ నిర్లక్ష్యం చేశాయి

ప్రధాని మోదీతిరువనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఎల్డీఎఫ్, యూడీఎఫ్ అవినీతి పాలన నుంచి కేరళను విముక్తి చేయాలనే దృఢ సంకల్పానికి లభించిన విజయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటములు తిరువనంతపురాన్ని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. రాష్ట్ర రాజధాని నగరమైన తిరువనంతపురంలో కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు.వికసిత్ భారత్ లక్ష్యం వైపు యావత్ దేశం సమష్టిగా పనిచేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్?లో మన నగరాలు కీలక పాత్ర పోషించనున్నాయని పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పట్టణ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతోందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణ పేద కుటుంబాల కోసం కూడా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పీఎం ఆవాస్ యోజన కింద దేశంలో 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించి పేదలకు అందజేశామని తెలిపారు. వీటిలో కోటి కంటే ఎక్కువ ఇళ్లు పట్టణ పేదల కోసం నిర్మించామని చెప్పారు. కేరళలోని పట్టణ పేదలే సుమారు 1.25 లక్షల పక్కా ఇళ్లను పొందారని పేర్కొన్నారు.

### నాలుగు రైళ్లను జెండా ఊపి ప్రారంభించిన మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం కేరళలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతీయ రైలు కనెక్టివిటీని మెరుగుపరచడానికి సహాయపడే మూడు అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ రైళ్లను, త్రిస్సూర్-గురువాయూర్ ప్యాసింజర్ రైలును, పూజప్పుర హెడ్ పోస్ట్ ఆఫీస్?ను ప్రారంభించారు. అలాగే సీఎస?ఆర్-ఎన?ఐఎస్టీ ఇన్నోవేషన్, టెక్నాలజీ అండ్ ఎంటర్?ప్రెన్యూర్?షిప్ హబ్?, శ్రీ చిత్ర తిరునల్ ఇన్?స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీలో అత్యాధునిక రేడియోసర్జరీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అలాగే పీఎం స్వనిధి క్రెడిట్ కార్డును ప్రారంభించారు. ఈ క్రమంలో కొందరు లబ్దిదారులకు క్రెడిట్ కార్డులను పంపిణీ చేశారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

### రాష్ట్రపతి, ప్రధాని నివాళి



**టీ మీడియా జనవరి 23,న్యూఢిల్లీ :**
నేడు స్వాతంత్ర్య పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి. నేతాజీ జయంతిని పురస్కరించుకుని కేంద్రం నేతాజీ జయంతిని పరాక్రమ దివాస్‌గా జరుపుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నివాళులర్పించారు. 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పరాక్రమ్ దివాస్‌గా జరుపుకుంటారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఈ గొప్ప నాయకుడికి నా వినయపూర్వక నివాళి అర్పిస్తున్నాను. నేతాజీ ఇచ్చిన స్వాతంత్ర్య పిలుపు లక్షలాది మంది భారతీయుల హృదయాల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఐక్యత, జాతీయవాద స్ఫూర్తిని మేల్కొల్పింది. భారత జాతీయ సైన్యం ద్వారా ఆయన భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నిర్ణయాత్మక నాయకత్వాన్ని అందించడమే కాకుండా.. దానిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఆదర్శాలు నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.కాగా, నేతాజీ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ ఆలోచనలు కాలాతీతమైనవి. తరతరాలకు ప్రేరణాత్మమైనవి అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కొనియాడారు.

## జూన్ 6 నుంచి
# గోదావరి పుష్కరాలు

### 6 జిల్లాల్లో 12 రోజులు

### సీఎం చంద్రబాబు అత్యున్నత సమీక్ష



**టీ మీడియా జనవరి 23, అమరావతి బ్యూరో :**
వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. ఈ క్రమంలో భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. వారందరికీ మౌలిక సౌకర్యాలు అదించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో గోదావరి పుష్కరాల పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారి అత్యున్నత సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో సమీక్షకు సీఎస్ విజయానంద్? రెడ్డి, మంత్రులు రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్?, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు సహ పలువురు హాజరయ్యారు.

**ఆరు జిల్లాల్లో ఏర్పాట్లు**

జూన్ 26, 2027 నుంచి జూలై 7, 2027 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించాలని నిర్ణయించారు. పుష్కరాల నిర్వహణ కోసం గోదావరి ప్రవహించే ఆరు జిల్లాలైన పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడలో సంబంధిత ఏర్పాట్లు చేశారు.

**9,918 మీటర్ల పొడవు- 373 ఘాట్లు**

గోదావరి పుష్కరాలపై సమీక్షకు ముందుగా ముఖ్యమంత్రికి వేద పండింతుల ఆశీర్వచనం చేశారు. తన హయాంలో 3వ సారి గోదావరి పుష్కరాలు నిర్వహించడం తన అదృష్టమని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా 139 ఘాట్లతో పాటు మొత్తం 373 ఘాట్లు 9,918 మీటర్ల పొడవున అభివృద్ధి చేసేలా ప్రణాళికలకు రూపకల్పన చేసిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు గోదావరి పుష్కర స్నానం ఆచరించేందుకు రాష్ట్రానికి వస్తారని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా చూడాలని సీఎం సూచించారు.

**కాతేరు దగ్గర 2 ఘాట్‌లు**

గత పుష్కరాల అనుభవాల దృష్ట్యా ఈ సారి నగరానికి శివారున కాతేరును ఆనుకొని ఉంటూ ఉన్న 2 వీఐపీ ఘాట్?లను నిర్మించనున్నట్లు సంబంధిత అధికారులు ఇంతకుముందే వెల్లడించారు. గామన్? ఇండియా బ్రిడ్జి వద్ద వీటిని నిర్మిస్తారు. ఒక్కొక్కటి 250 మీటర్లకుపైగా నిర్మించేలా సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా గామన్? బ్రిడ్జి అప్రోచ్? రోడ్లకు అనుసంధానం చేస్తూ దీన్ని నిర్మిస్తారు. గత పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కాతేరు గట్టు మీదుగా రాజానగరం నియోజకవర్గం పరిధిలో గట్టు ప్రాంతాన్ని వెడల్పు చేసేందుకు సైతం పలు ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. దీంతో ప్రముఖులు నగరంలో ప్రవేశించకుండా నేరుగా గామన్? బ్రిడ్జి మీదుగా ఇక్కడకు నేరుగా చేరుకోవచ్చు. దీనికితోడు ట్రాఫిక్? సమస్య కూడా తలెత్తదు.

## సిట్ అధికారులే
# నీళ్లు నమిలారు

### మాజీ మంత్రి కేటీఆర్

**టీ మీడియా జనవరి 23, హైదరాబాద్ బ్యూరో :**
ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించినట్లు బీఆర్?ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చెప్పారు. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు కదా అది నిజమేనా అని సిట్‌ను అడిగానని ఆయన తెలిపారు. తాము అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారని వివరించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ అనంతరం కేటీఆర్? తెలంగాణ భవన్?లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నట్లు, తమకు కూడా కుటుంబాలు ఉన్నాయని కేటీఆర్? తెలిపారు. రెండేళ్ల అసమర్థ పాలన నుంచి దృష్టి మళ్లించేందుకే ప్రభుత్వం కాలక్షేప కథాచిత్రాలు నడుపుతోందని ఎద్దేవా చేశారు. సిట్? విచారణకు పూర్తిగా సహకరించినట్లు తెలిపారు.



**అడిగిందే అడిగి, చిరాకు పెట్టారు**

ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్? కావటం లేదా? అని సిట్?ను అడిగానన్న కేటీఆర్? తన ప్రశ్నలకు అధికారులు నీళ్లు నమిలారని చెప్పారు. ఏవో కొన్ని పేర్లు చెప్పి వాళ్లు తెలుసా అని అడిగిందే అడిగారని అన్నారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికినా, వాటిపై హరీశ్?రావు ఆధారాలు ఇచ్చినా చర్యలు ఎందుకు లేవని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు గుండాగిరి చేస్తున్నా చర్యలెందుకు లేవు, సిట్ ఎందుకు లేదు? అని ప్రశ్నించారు.

**ఖాకీబుక్? అందరికీ ఒకేలా ఉండాలి**

సీఎం బావమరిది సృజన్? రెడ్డి కింగ్? పిన్ అని ఆధారాలు ఇచ్చినా సిట్? ఎందుకు ఉండదు? అని కేటీఆర్? అన్నారు. న్యాయం, ధర్మం, ఖాకీబుక్ అందరికీ ఒకేరకంగా ఉండాలని కోరారు. అడిగిందే అడిగారని, తిప్పితిప్పి అడిగి చిరాకు పెట్టారని ఆక్షేపించారు. తమ విచారణ పట్ల లీకులు వండి మీడియాకు ఇస్తున్నారని కేటీఆర్? మండిపడ్డారు. ఈరోజు తనను ఎవరితోనూ కలిపి విచారించలేదని స్పష్టం చేశారు. ఇవాళ విచారణలో తన పక్కన ఎవరూ లేరని అన్నారు. ఇవాల్టి విచారణలో తాను తప్ప ఏ రావు లేరన్నారు. మళ్లీ విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు చెబితే వస్తానని చెప్పానన్నారు.

**రెండేళ్లుగా దర్యాప్తు**

బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో ఎస్?ఐబీ కేంద్రంగా ఫోన్? అక్రమ ట్యాపింగ్? జరిగిందంటూ 2024 మార్చిలో పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన కేసును ప్రస్తుతం హైదరాబాద్? పోలీస్? కమిషనర్? సజ్జనార్? నేతృత్వంలోని సిట్?(ప్రత్యేక దర్యాప్తు బృందం) దర్యాప్తు చేస్తోంది. ఈకేసు దర్యాప్తులో భాగంగానే తాజాగా మాజీమంత్రి కేటీఆర్?ను విచారణకు పిలిచారు. వాస్తవానికి కేసు నమోదై దాదాపు రెండేళ్లు కావస్తున్నా దర్యాప్తు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇందులో పోలీసు అధికారులే నిందులుగా ఉన్నారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు, మాజీ డీసీపీ రాధాకిషన్? రావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్? రావులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి

### కేటీఆర్ విచారణపై
## స్పందించిన సిట్
### -ఒంటరిగానే ఆధారాలతో ప్రశ్నించాం



3లో..

# నెట్‌వర్క్‌కు శ్రద్ధాంజలి

## నివాళులు అర్పిస్తూ గ్రామస్థుల ఆగ్రహం

**టి మీడియా , జనవరి 23 , శివమొగ్గ :**

ప్రస్తుత కాలంలో మొబైల్, ఇంటర్నెట్ మానవులకు రోజు వారి జీవితంలో భాగంగా మారాయి. తిండి తిప్పలు మానినా ఉండగలరేమో కానీ ఫోన్? వాడకుండా మాత్రం అసలు ఉండలేరు! అయితే, వాడుకునేందుకు ఫోన్? ఉన్నా అందులో నెట్?వర్క్? లేకపోతే? అది కూడా ఒకట్రెండు రోజులు కాదు కొన్ని నెలలు అయితే? వాళ్ల పరిస్థితి ఏంటి? ఇలాంటి సమస్యే కర్ణాటకలో చోటుచోసుకుంది.ఆ ప్రాంతాలోని గ్రామాల్లో సిగ్నల్ సమస్యలు, ఇంటర్నెట్ వేగం తక్కువగా ఉన్నట్లు వినియోగదారులు ఫిర్యాదు చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోలేదు. ఈక్రమంలోనే ఆగ్రహానికి గురైన గ్రామస్థులు నెట్?వర్క్ సంస్థకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నిరసన చేపట్టారు. ఈ ఘటన శివమొగ్గ జిల్లా హోసనగర తాలూకాలోని హుంచా గ్రామం సమీపంలో జరిగింది. గ్రామం సమీపంలో బీఎస?న?ల్?కు టవర్?కు శ్రద్ధాంజలి ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అసలేం జరిగిందంటే?



**ప్రజలతో పాటు విద్యార్థులకూ ఇబ్బందులు**

హుంచా గ్రామంలో చాలా సంవత్సరాల క్రితం ఒక బీఎస?న?ల్ టవర్ ఏర్పాటు చేశారు. అయితే, అది సరిగ్గా పనిచేయకపోవడంతో, ఈ ప్రాంతంలోని బీఎస?న?ల్ వినియోగదారులు కొన్ని నెలలుగా నెట్?వర్క్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో, అక్కడి ప్రజలు నెట్?వర్క్ సౌకర్యాల కోసం దూరంలో ఉన్న రిప్పన్?పేటకు వెళ్లాల్సి వస్తోంది. ఫలితంగా విద్యార్థులు సహా ప్రజలంతా నెట్?వర్క్ లేక ఇబ్బందులు పడుతున్నారు.

**టవర్ ఉన్న ప్రదేశంలో నిర్వహణ లోపం**

హుంచా గ్రామం చుట్టూ 12కు పైగా గ్రామాలు ఉన్నాయి. ఈ ఊర్లన్నింటికి సమీపంలో ఉన్న ఒక కొండపై బీఎస?న?ల్ టవర్? ఉంది. ఆ టవరే అక్కడున్న ప్రజలకు ఆధారం. టవర్? కింద ఉన్న ఒక గది నిర్మాణ లోపం వల్ల శిథిలావస్థకు చేరుకుంది. అక్కడ విద్యుత్? సరఫరా లేదు. అలానే టవర్? కోసం బ్యాటరీలు అమర్చేందుకు ఎవరూ లేరు. ఆ ప్రదేశాన్ని ఎవరూ పర్యవేక్షించకపోవడంతో కొన్ని వస్తువులు దొంగతనానికి గురయ్యాయి. ఇలా నిర్వహణ లోపం కారణంగా ప్రస్తుత బీఎస?న?ల్ టవర్ శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు**

ఫోన్లు మాట్లాడుకోవాలన్నా, మెసేజులు పంపించాలన్నా, లేదా ఇంటర్నెట్? సేవలు వినియోగించుకోవాలన్నా తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యతో విసిగిపోయిన వినియోగదారులు తమకు నెట్?వర్క్ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులతో పదేపదే విజ్ఞప్తి చేశారు. వారు ఈ విషయాన్ని పెడచెవిన పెడుతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా సరే ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. దీంతో అక్కడి ప్రజలు తమ దృష్టిలో బీఎస?న?ల్ చచ్చిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా వారి గ్రామంలో ఉన్న బీఎస?న?ల్ టవర్?కు ?శ్రద్ధాంజలి అని ప్రింట్? వేసిన ఫ్లెక్సీని ఏర్పాటు చేసి ప్రజలు నిరసలను చేపట్టారు.

**మరో ప్రైవేట్ కంపెనీ నుంచి నెట్?వర్క్**

ఇది ప్రభుత్వానికి సంబంధించిన నెట్?వర్క్? కాబట్టి, ప్రజలకు దీని సేవలు అందేలా చేయడం ప్రభుత్వం బాధ్యత అంటూ అక్కడున్న గ్రామస్థులు డిమాండ్? చేస్తున్నారు. "ఈ విషయంపై అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయింది. ఈ టవర్ కారణంగానే చుట్టుపక్కల గ్రామస్థులు బీఎస?న?ల్ సిమ్?లు కొనుగోలు చేశారు. ఇప్పుడు ఈ నెట్?వర్క్ లేదు. మాకు మరో ప్రైవేట్ కంపెనీ నెట్?వర్క్ వస్తుంది. కానీ, ప్రభుత్వ యాజమాన్యంలోని నెట్?వర్క్ మాకు ఎందుకు రావడం లేదు? మేము బీఎస?న?ల్ వినియోగదారులం, మాకు నెట్?వర్క్ అందించండి" అని హుంచా గ్రామ నివాసి ఉల్లాస్ డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ కాలేజీ క్లాస్‌రూమ్‌లో విద్యార్థిని ఆత్మహత్య

**టి మీడియా ,జనవరి 23 , అహ్మదాబాద్:**

ప్రైవేట్? కాలేజీ క్లాస్?రూమ్?లో ఒక విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. క్యాంపస్?లోని హాస్టల్?లో నివసించే ఆమె కనిపించకపోవడంతో అంతా వెతికారు. చివరకు ఖాళీ తరగతి గదిలోని సీలింగ్? ఫ్యాన్?కు విద్యార్థిని మృతదేహం వేలాడుతుండటాన్ని గమనించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుజరాత్?లోని గాంధీనగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పటాన్ జిల్లాకు చెందిన 19 ఏళ్ల శివానీ అహిర్, బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నది. గాంధీనగర్? సెక్టార్ 7లోని జేఎం చౌదరి బాలికల హాస్టల్?లో ఆమె నివసిస్తున్నది.కాగా, జనవరి 21న సాయంత్రం ఆ ప్రైవేట్? కాలేజీ ప్రాంగణంలోని హాస్టల్ నుంచి శివానీ అదృశ్యమైంది. ఆమె కనిపించకపోవడంతో కాలేజీ యాజమాన్యం, సిబ్బంది వెతకడం ప్రారంభించారు. ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో శివానీ తల్లిదండ్రులు, పోలీసులు కాలేజీ క్యాంపస్?కు చేరుకున్నారు. ఆమె కోసం వెతకగా ఖాళీ క్లాస్?రూమ్?లోని సీలింగ్? ఫ్యాన్?కు వేలాడుతున్న శివానీ మృతదేహం కనిపించింది.మరోవైపు ఆ క్లాస్?రూమ్?లోని సీసీటీవీ ఫుటేజ్?ను పోలీసులు పరిశీలించారు. శివానీ ఒక బల్లపై నిలబడి సీలింగ్ ఫ్యాన్?కు స్కార్ఫ్? కట్టింది. ఆ తర్వాత కిందకు దిగింది. కొద్దిసేపు మొబైల్? ఫోన్? చూసింది. మళ్లీ బల్లపైకి ఎక్కింది. ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.సీసీటీవీ ఫుటేజ్? ఆధారంగా ప్రమాద మరణంగా పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థిని శివానీ మృతదేహాన్ని పోస్ట్?మార్టం కోసం తరలించారు. ఆమె ఆత్మహత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని పోలీస్? అధికారి తెలిపారు.



# కాంగ్రెస్ కు షాకిచ్చిన శశి థరూర్

- పార్టీ మీటింగ్ కు డుమ్మా
- మోదీ సభకు హాజరు

**టి మీడియా ,జనవరి 23 , ఢిల్లీ బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీలో సీనియర్, అగ్రనేతల్లో ఒకరైన శశి థరూర్.. ఈ మధ్య ఆ పార్టీకి కాస్త దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. తాజాగా ఆయన పార్టీకి షాకిచ్చారు. ఢిల్లీలో నిర్వహించిన పార్టీ సమావేశానికి డుమ్మా కొట్టి.. తన రాష్ట్రంలో ప్రధాని మోదీ నిర్వహించిన కార్యక్రమానికి శశి థరూర్ హాజరవ్వడం ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో చర్చకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత అయిన శశి థరూర్.. కేరళలోని తిరువనంతపురం నియోజకవర్గం నుంచి ఆ పార్టీ తరపున ఎంపీగా కొనసాగుతున్నారు.2009 నుంచి ఆయన అక్కడి నుంచే కాంగ్రెస్ తరపున ఎంపీగా గెలుస్తూ వస్తున్నారు. పార్టీలో



ఇంత సీనియారిటీ ఉన్నప్పటికీ.. ఇటీవల తనకు తగిన గౌరవం దక్కడం లేదనే అభిప్రాయంలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే పలు సందర్భాల్లో బీజేపీని, మోదీని పొగుడుతూ వస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పై పరోక్షంగా విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆయనకు, కాంగ్రెస్ పార్టీకి మధ్య దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. ఇక తాజాగా.. కేరళలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సమాయత్తం కోసం శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఒక కీలక సమావేశం నిర్వహించింది. కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులతోపాటు, కేరళ నేతలు పాల్గొన్నారు. కానీ, కేరళకే చెందిన అగ్రనేతగా గుర్తింపున్న శశి థరూర్ మాత్రం ఈ సమావేశానికి హాజరుకాలేదు.అంతేకాదు.. తన పార్లమెంట్ నియోజకవర్గమైన తిరువనంతపురంలో ప్రధాని మోదీ సభకు హాజరయ్యారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి దూరమవుతూ, బీజేపీకి దగ్గరవుతున్నారా అనే సందేహం మొదలైంది. అయితే, ఈ అంశంపై కాంగ్రెస్ వర్గాలు స్పందించాయి. శశి థరూర్ కాంగ్రెస్ సమావేశానికి రాలేనని ముందుగానే సమాచారం ఇచ్చినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. తన సొంత నియోజకవర్గంలో మోదీ పాల్గొంటుండటంతో దీనికి హాజరయ్యేందుకు ఆయన కాంగ్రెస్ అనుమతి తీసుకున్నారని వెల్లడించారు.

# నేతాజీ ఆశయాలు మార్గదర్శకం

- చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 23, మేడ్చల్:**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మున్సిపాలిటీ కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర?స్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ హాజరై, సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహానాయకుడని కొనియాడారు.నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే నినాదంతో కోట్లాది మందిలో దేశభక్తిని రగిలించిన మహానుభావుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ రెడ్డి, కొండల్ రెడ్డి, మొగులయ్య, సందీప్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, భాస్కర్, మోహన్, నర్సింలు,ఆంజనేయులు, రవి కాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, యాదాకిషన్, సత్యనారాయణ చారి, దామోదర్ చారి, కుమార్ గౌడ్, శంకర్, మురళి, దీపక్, యువకులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన

**టీ మీడియా, జనవరి 23, చిన్నంబావి:**

చిన్నంబావి మండలం కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులు, పోలీసు అధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు, ప్రజలకు, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, బైకు, పై ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో మీ తండ్రికి హెల్మెట్ ధరించమని చెప్పండి. అలాగే కారు, డ్రైవ్ చేస్తున్న సీటు బెల్టు పెట్టుకుని డ్రైవ్ చేయమని చెప్పండి. మద్యం సేవించి బండి నడపద్దని మీ తల్లిదండ్రులకు, ఫోన్, మాట్లాడుతూ డ్రైవ్ చేయవద్దని తెలియజేయండి. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని విద్యార్థిని విద్యార్థులకు పోలీసు అధికారులు తెలియజేశారు. అదే విధంగా విద్యార్థులతో ముఖా ముఖిగా మాట్లాడి విద్యార్థులకు కొన్ని ప్రశ్నలుకు సమాధానాలు భద్రత గురించి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పోలీస్ అధికారులు, స్కూల్ ప్రిన్సిపాల్ లింగస్వామి, ఉపాధ్యాయులు రాజు, అలెగ్జాండర్, స్కూలు విద్యార్థులు, వివిధ గ్రామాల వాహనదారులు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేషనల్ ఓటర్స్ డే ప్రతిజ్ఞ

**టీ మీడియా, జనవరి 23, మేడ్చల్:**

నేషనల్ ఓటర్స్ డే కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రోజు డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ సర్కిల్ ఆఫీస్ వద్ద, 18 సంవత్సరాల నిండిన పౌరులందరి చేత ఓటర్స్ ప్రతిజ్ఞ చేయించినారు, అదేవిధంగా బహదూర్ పల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వద్ద జరిగిన కార్యక్రమంలో కాలేజీ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ ఎమ్మార్వో ఎన్ రాజేశ్వర్ రెడ్డి, ఏఎంసి బి లక్ష్మణ్, సర్కిల్ సిబ్బంది, జూనియర్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ పరిశీలించినడిప్యూటీ కమిషనర్

**టీ మీడియా, జనవరి 23,మేడ్చల్:**

సర్కిల్ పరిధిలో స్పెషల్ శానిటేషన్ లో భాగంగా డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ సర్కిల్ పరిధిలోని స్పెషల్ శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించినారు, రోడ్డుకు ఇరువైపులా చెట్ల పదులు పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరచాలని, గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ తొలగించాలని, సూచించినారు, అలాగే ఈరోజు గండి మైసమ్మ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాలలో వేస్ట్ చెత్తను కాల్చుతున్న వారిని గుర్తించి వారికి 5000 రూపాయలు పెనాల్టీ విధించడం జరిగింది, ఎవరు బహిరంగ ప్రదేశాలలో ప్లాస్టిక్ గాని చెత్తను గాని కాల్చవద్దని అలా కాల్చిన వారిపై జరిమాన విధిస్తామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి ఈ ఈ అన్వేష్ రెడ్డి, శానిటేషన్ ఏ ఈ ఈ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, పాల్గొన్నారు.




# సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**టీ మీడియా జనవరి 23,నారాయణపేట:**

గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నారాయణపేట స్కిల్ డెవలప్మెంట్ సింగారం ట్రైనింగ్ సెంటర్లో నూతన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న తొలి దశ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలి దశలో 5 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో వివిధ మండలాలకు చెందిన సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సుధాకర్ రెడ్డి, మొగులప్ప సర్పంచ్ లు జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**టీ మీడియా జనవరి 23, హనుమకొండ:**

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46,64 డివిజన్ల పరిధిలోని మడికొండలో శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ఎస్సీ కాలనీ, వెస్ట్ సిటీ, అంబేద్కర్ విగ్రహం, గవర్నమెంట్ స్కూల్, టీఎన్జీవోస్ కాలనీ, సాయి ఆర్కేడ్ కాలనీలలో సుమారు రూ.3 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పలు కాలనీలలోని ప్రజలతో స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబడిన ప్రతి కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధిక రెడ్డి, తొట్ల రాజు యాదవ్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, డివిజన్ అధ్యక్షులు వసకుల నాగరాజు, కాంగ్రెస్ శ్రేణులు వీసం సురేందర్ రెడ్డి, బిల్లా రవీందర్, కుర్ల మోహన్, గుర్రం అమర్నాథ్, ప్రభాకర్, అంకుష్, రాజ్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దయాకర్, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## శిశు మందిర్ లో అక్షర అభ్యాస కార్యక్రమం

**టీ మీడియా జనవరి 23, పెద్దపల్లి :**

జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఈరోజు సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా మూడు సంవత్సరముల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మొదటగా గణపతి పూజ, సరస్వతి హోమం, సరస్వతీ పూజ కార్యక్రమం ను ఎంతో భక్తి శ్రద్ధలతో వేద పండితుడు సత్యనారాయణ చేయడం జరిగింది. పిల్లలందరికీ అక్షరాభ్యాస కార్యక్రమం ను వచ్చిన అతిథుల చే చేపించడం చిన్నారులచే, బియ్యం పై, "ఓంకారాన్ని"దిద్దించారు. విద్య ప్రమాణానికి నాంది పలికే ఈ పవిత్ర కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు. మంజుల. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రబంధ కరిని సభ్యులు కలువలమల్లారెడ్డి, కాటం రవీందర్, కావేటి రాజగోపాల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆటల పోటీలు ప్రారంభం

**టీ మీడియా, జనవరి 23,మేడ్చల్ :**

దుండిగల్ సర్కిల్ చర్చి గాగిలాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో హెచ?ం కె నాగరాజు గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం రోజున విద్యార్థులకు ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాలు ఆరోగ్యానికి మంచిదన్నారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతులు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో టీచర్స్ స్టాఫ్ పి.కవిత టీచర్, ఎస్ జి టి మేఘమాల, ఎస్ జి టి థెరిసా, వివి మనీషా, వివి అనూష,వివి టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంతో ఆటోలో పోటీల్లో పాల్గొన్నారు.





## దర్గా ఉర్సులో మంత్రి ప్రార్థనలు

**టీ మీడియా జనవరి 23, టేక్మాల్ ప్రతినిధి:**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ఉన్న ప్రముఖ హజరత్ షాహిద్ అల్లా ఖాద్రి దర్గా 198వ ఉర్సు ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, దర్గాకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి, అల్ ఇండియా జమ్యూతుల్ ముషాయాఖ్ అధ్యక్షులు సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హస్ని హుసేని ఖాద్రి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మజ్జుర్, స్థానిక సర్పంచ్ సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, ఏ ఎం సివైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆర్టిఏసభ్యులు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, మణికిషన్?తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మైనారిటీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

